ఇయ్యాల్టి NEWS Local 2 Global
ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM
https://epaper.eyyaltynews.in/
శనివారం 15 ఆగస్టు 2026

## రేషన్ కార్డు కాదు భాయ్.. పేదోడి ఆత్మగౌరవం: రేవంత్!

**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, ఆగస్టు 15:**

తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో ప్రారంభించారు. రేషన్ కార్డు ప్లాస్టిక్ ముక్క కాదని.. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. పేదల ఆకలి తీర్చడమే స్మార్ట్ రేషన్ కార్డు అసలు ఉద్దేశమన్నారు.ప్రతినెలా 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. రైతులకు బోనస్, ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలపై ఫైర్ అయిన సీఎం.. రైతుల కోసం ఎవరు ఏం చేశారో అసెంబ్లీలో చర్చకు సిద్ధమా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు.





- రేపు గోదా రంగనాథుల లగ్గం.. ఎల్లుండి రథోత్సవం
- ఎదులాబాద్‌కు పోటెత్తనున్న భక్తజనం..
- గాజుల అండాలమ్మకు ముడుపుల జోరు!
- పచ్చని చెట్ల మధ్య.. పెద్ద చెరువు ఒడ్డున.
- శ్రీమన్నారాయుణుడి ఆధ్యాత్మిక సందడి..!........

# ఉత్తర శ్రీవిల్లిపుత్తూర్ల పెండ్లి సందడి..!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15:**

వందల ఏండ్ల హిస్టరీ ఉన్న మన ఎదులాబాద్‌లోని శ్రీ గోదాదేవి సమేత మన్నారు రంగనాథస్వామి ఆలయం జాతర ముచ్చట్లతో మస్తు కళకళలాడుతోంది.. తమిళనాడుల ఉండే శ్రీవిల్లిపుత్తూరు తర్వాత, మళ్లీ అట్లనే గోదాదేవి-రంగనాథస్వామి కలిసి కొలువైన పవిత్ర క్షేత్రం మన దగ్గరే ఉంది. అందుకే భక్తులందరూ ఈ గుడిని ముద్దుగా 'ఉత్తర శ్రీవిల్లిపుత్తూరు' అని కూడా పిలుచుకుంటారు.

**రేపు లగ్గం.. ఎల్లుండి రథం..!**

ఈ శ్రావణ మాస వేడుకల్లో భాగంగా రేపు ఆదివారం నాడు గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం , ఇక ఎల్లుండి సోమవారం నాడు రథోత్సవం పండగక్క లెక్క అంగరంగ వైభవంగా జరగబోతోంది. సందు లేకుండ వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుంటారని గుడి చుట్టుపక్కల అంతా పండుగ వాతావరణం అల్లుకుంది.

**స్వామివారి రూపమే కిక్కు!**

ఇక్కడ రంగనాథస్వామి విగ్రహం మిగిలిన గుళ్లల ఉన్నట్టు మొత్తం శేషతల్పం మీద పడుకుని ఉండడు .. మోచేతి మీద కొద్దిగా పైకి లేచి కూర్చున్నట్టు ఒక డిఫరెంట్ స్టైల్‌లో దర్శనమిస్తారు. గరుడ వాహనం మీద వేగంగా కిందికి దిగే టైమ్‌లో స్వామివారి మోచేతికి సన్నగా దెబ్బ తాకిందట, అందుకే ఈ రూపం వచ్చిందని ఇక్కడి పెద్దమనుషులు చెప్తారు.

**గాజుల అండాలమ్మగా అమ్మవారు!**

ఈ క్షేత్రంలో గోదాదేవిని భక్తితో 'గాజుల అండాలమ్మ' అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు చిన్న పాప రూపంలో వచ్చిన అమ్మవారు, గాజులాయన దగ్గర గాజులు తొడుక్కొని.. అట్నే గుట్లకు పోయి గాయం అయ్యిందట.. అప్పటి నుంచి అమ్మవారికి గాజులు చడాయి చేయడం ఇక్కడ పెద్ద రివాజుగా మారిపోయింది.

**ముడుపు కడితే.. పెళ్లి ఫిక్స్ !**

పెళ్లికాక టైం పడుతున్న యువతీ, యువకులు అమ్మవారికి గాజులు సమర్పించి ముడుపు కడితే చాలు.. అట్లే పెళ్లి గడియలు దగ్గరపడతాయని జనం గట్టిగా నమ్ముతారు. అందుకే లగ్గం కుదరాలని కోరుకునే భక్తులతో ఈ గుడి ఎప్పుడూ రష్‌గా ఉంటుంది!

**ఆరు శతాబ్దాల లవ్ అండ్ భక్తి బాండింగ్!**

అప్పలాచార్య అప్పన్న అయ్యంగార్ అనే భక్తుడు సుమారు 600 ఏండ్ల కిందట ఈ గుడిని కట్టించిందని చరిత్ర చెప్తోంది. స్వయంభూగా వెలసిన ఈ దేవుడు మన ఘటకేసర్ పక్కనే, హైదరాబాద్ నుంచి కేవలం 30 దూరంలోనే ఉన్నాడు.

**గోవిందా.. గోవిందా.. శ్రీమన్నారయణ అంటూ వెంటనే బయల్దేరి పోర్రిమరి**

రేపు ఘనంగా కల్యాణం.. ఎల్లుండి రథోత్సవం.. ఏడులాబాద్ గోదా రంగనాథుల

జాతర ముచ్చటను కళ్లారా చూసి భక్తులందరూ పెద్ద ఎత్తున రావాలని గుడి నిర్వాహకులు పిలుస్తున్నరు. పెద్ద చెరువు గట్టు పక్కన, పచ్చని ప్రకృతి నడుమ ఉంటే ఆ దేవుని దర్శనం చేసుకుంటే వచ్చే కిక్కే వేరు భాయ్.. ఇంకెందుకు ఆలస్యం గోవిందా.. గోవిందా.. శ్రీమన్నారయణ అంటూ వెంటనే బయల్దేరి పోర్రిమరి

## రేపే శంభుల ఫౌండేషన్ ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు..

**వచ్చేయ్యిర్రి మరి బాగ్ అంబర్‌పేటకు**



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15:**

బాగ్ అంబర్‌పేట్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో రేపు ఆదివారం ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు జరగనుంది. శంభుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మెడికోవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించనున్నారు. శంభుల ఫౌండేషన్ చైర్పర్సన్ శంభుల శ్రీకాంత్ గౌడ్, కంటెస్టెంట్ కార్పొరేటర్ శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలంతా క్యాంపుకు వచ్చి ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీపీ, షుగర్, సాదరాణ వ్యాధులతో పాటు, కంటి, దంత పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ సంప్రదింపుల సేవల అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ క్యాంపుకు వి. హనుమంతరావు, డాక్టర్ రోహిన్ రెడ్డి, మోతా రోహిత్, ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

ప్రజలంతా కలిసి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



**తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం**

2లో..

**నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ**



2లో..

# మది నిండా... జెండా పండుగ.

## రత్నానగర్‌లో జెండా జోష్.. కాలేరు వెంకటేశ్‌తో జైహింద్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15**

:అంబర్‌పేట నల్లకుంట రత్నానగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జోష్‌గా జరిగాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జాతీయ జెండా ఎగరేసి.. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఎమ్మెల్యే కాలేరు స్మరించుకున్నారు.



## గోల్నాకలో మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15**



:80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్నాక డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండా ఎగరేశారు. దేశభక్తి చాటుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## హనుమాన్ నగర్‌లో .. అడిషనల్ డీసీపీ నరసయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15**

:గోల్నాక హనుమాన్ నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జోష్‌గా జరిగాయి. సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ సత్తికాకతో పాటు బస్తీ నాయకులు పాల్గొన్నారు.



## హిమాయత్‌నగర్‌లో.... దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు జోష్‌గా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరయ్యారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, అశోక్, ప్రియరాజే, పూర్ణచందర్, మహేష్, జాకీ, బాలకిషన్, జోసెఫ్, నదీమ్, సర్ఫరాజ్, అనీష్, జైస్వాల్, సాయి, అభిషేక్, మోసిన్, శేఖర్, పాషా, జాహెద్, ముజఫర్, వర్ష, బిందియా, సుజాత, స్వరూప, పూర్ణిమ, అనూష, అఫ్జల్, కిరణ్, ఉజ్వల్, జగదీష్, రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్‌నగర్‌లో జాతీయ జెండా పండుగ.. వంజరి వాడలో జైహింద్ హోరు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15:**

అంబర్‌పేట ప్రేమ్‌నగర్ వంజరి వాడలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జోష్‌గా జరిగాయి. ఉపాధ్యక్షుడు వంజరి భూమన్న ఆధ్వర్యంలో కోశాధికారి వారే బాలకృష్ణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు లవంగు ఆంజనేయులు జాతీయ జెండా ఎగరేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దౌరే గంగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ వంజరి నాగరాజుతో పాటు జొన్నక్ మోహన్ రాజ్, విట్టల్ రాజా శేఖర్, వారే నాగరాజు, ఏం.కే. రాజు, వంజరి అశోక్, ధరకు నరేశ్, నవత్ అశోక్, దాలే శ్రీనివాస్, సాటికే రాజు, పోత్నాక్ నాగరాజు, అనంత వెంకటేష్, గోపాల్ శ్రీనివాస్, లవంగు గణేష్, కాలేరు నగేష్, ఏం.కే. శ్యామ్, విట్టల్ శివమణి తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్‌రెడ్డి నగర్‌లో ..కరిపే శంకర్ ఆధ్వర్యంలో సందడి!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 15:**



రామంతాపూర్, వెంకట్‌రెడ్డి నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జోష్‌గా జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరిపే శంకర్ వంజరి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగరేశారు. కాలనీ నాయకులు అంజన్న, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గుప్త, వెంకటేష్, శివ రామకృష్ణ, జనార్ధన్, సంతోష్ కుమార్, రఘునందన్, ప్రభాకర్, శివ కుమార్, మాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కరిపే అనిల్ కుమార్ వంజరి, నాగచైరీతో పాటు యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

https://epaper.eyyaltynews.in/

02

జనరల్ న్యూస్

శనివారం 15 ఆగస్టు 2026

# భారత 80వ స్వాతంత్ర్య వేడుకలు.. ఆకట్టుకుంటున్న గూగుల్ ప్రత్యేక డూడుల్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15**




: భారతదేశం తన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంది. ఈ చారిత్రక వేడుకల్లో భాగంగా ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్ తన హోమ్‌పేజీలో ప్రత్యేక డూడుల్‌ను ప్రదర్శించి శుభాకాంక్షలు తెలిపింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైవిధ్యానికి ప్రతీకగా నిలిచే ఈ డూడుల్ ఎంతగానో ఆకట్టుకుంటోంది. భారతీయ వస్త్ర కళల నుంచి స్ఫూర్తి పొంది ఈ డూడుల్‌ను ఎంతో కళాత్మకంగా రూపొందించారు. ప్రకాశవంతమైన రంగులు, సంప్రదాయ డిజైన్లు, క్లిష్టమైన నమూనాలతో గూగుల్ లోగోకు ప్రత్యేకమైన భారతీయతను జోడించారు. దేశ సాంస్కృతిక వారసత్వ సంపదకు అద్దం పట్టేలా ఈ డూడుల్ ఉంది. ఈ డిజిటల్ నివాళి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చింది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు.. నిరంతర ప్రక్రియ: మంత్రి ఉత్తమ్

**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, ఆగస్టు 15:**



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ఇది ఒక చారిత్రక ఘట్టమని అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గతంలో ప్రజలకు నాణ్యత లేని దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, అయితే తమ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించి సన్న బియ్యాన్ని సేకరిస్తోందని తెలిపారు.

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 15: గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.



## నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**

దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



## వందేమాతరం ఆపాలన్నారా? సోనియా, ఖర్గే సైగలపై దుమారం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**

కాంగ్రెస్ ఆఫీసులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వందేమాతరం చుట్టూ కొత్త వివాదం మొదలైంది. పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే చేసిన సైగలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో ఇద్దరూ చేతులతో కొన్ని సంకేతాలు చేశారు. సోనియా అక్కడి నిర్వాహకులపై ఏదో విషయంలో అసహనం వ్యక్తం చేసినట్లుగా వీడియోలో కనిపించింది. గేయాన్ని ఆపాలని సూచించినట్లుగా ఆ సైగలు కనిపించాయని అధికార పక్షం ఆరోపిస్తోంది.ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే సహా పలువురు నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో సోనియా, ఖర్గే పక్కనున్న వారివైపు చేతులతో సంకేతాలు చేశారు. దీంతో కాంగ్రెస్ నేతలు గేయాన్ని ఆపాలని చెప్పారా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కాంగ్రెస్ నాయకత్వం జాతీయ గీతాన్ని గౌరవించడం లేదంటూ బీజేపీ సహా పలువురు విమర్శలు చేశారు.

## ప్రధాని మోదీ రూ. 5000 ఇస్తున్నారా? ఈ ప్రచారాన్ని అస్సలు నమ్మొద్దు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**




80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు రూ. 5,000 నగదు బహుమతి అందిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం దీనిపై స్పష్టతనిచ్చింది. ప్రభుత్వం ఇటువంటి పథకాన్నేదీ ప్రకటించలేదని, ఇది కేవలం మోసపూరిత ప్రచారమని తేల్చిచెప్పింది. గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికల్లో "స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రధాని మోదీ రూ. 5,000 అందిస్తున్నారు. ఈ నగదును పొందేందుకు మీ బ్యాంకు వివరాలను నమోదు చేయండి" అనే సందేశాలు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. దీనిపై స్పందించిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్, ప్రజల వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలను తస్కరించేందుకు సైబర్ నేరగాళ్లు పన్నిన పన్నాగమని హెచ్చరించింది.

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 15:**



కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు.రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది: బండి సంజయ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**

తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు.

రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో

ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు.

## రేపు సాయంత్రం తెరుచుకోనున్న శబరిమల ఆలయ ద్వారాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**



కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ ద్వారాలు మలయాళ నూతన సంవత్సరం, పవిత్ర 'చింగం' మాస పూజల నిమిత్తం రేపు సాయంత్రం 5 గంటలకు తెరుచుకోనున్నాయి. ఆలయ ముఖ్య తంత్రి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ప్రధాన పూజారి (మేల్‌శాంతి) ప్రసాద్ ఈడీ గర్భగుడి తలుపులను తెరిచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.మలయాళ నూతన సంవత్సర ప్రారంభ దినమైన ఆగస్టు 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దివ్య దర్శనం కల్పిస్తారు. ఈ ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం ఆగస్టు 21న రాత్రి 10 గంటలకు ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తారు. అనంతరం ఓనం పండుగ ఉత్సవాల సందర్భంగా ఆగస్టు 24న ఆలయాన్ని తిరిగి పునఃప్రారంభిస్తారని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు వెల్లడించింది.

## అవినీతిని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం విజయ్ పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**



తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రసంగం ప్రారంభంలోనే జెన్ జీ యువతను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ 'వణక్కమ్ జెన్ జీ' అని పలకరించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న నా తమిళ బంధువులకు, జెన్ జీ మిత్రులకు నా వణక్కమ్' అని విజయ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఎ. చంద్రశేఖర్, శోభలతో పాటు నటి త్రిష మొదటి వరుసలో ఆసీనులయ్యారు.



## మోదీ ఆలింగనాలపై రాహుల్ గాంధీ సెటైర్.. నెహ్రూ పాత ఫొటోలతో బీజేపీ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ నేతలను ఆలింగనం చేసుకోవడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యంగ్యాస్త్రాలు రాజకీయంగా కొత్త వివాదానికి దారితీశాయి. దీనికి ప్రతిగా బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే, భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు సంబంధించిన కొన్ని పాత చిత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది.ఇటీవల జరిగిన ఒక పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ, తోటి నేత సందీప్ దీక్షిత్‌ను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విదేశీ నేతలను కౌగిలించుకోవడమే విదేశాంగ విధానం అనే ఆలోచన ప్రధాని మోదీకి ఎలా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు" అని వ్యాఖ్యానించారు. దీనిపై సందీప్ దీక్షిత్ చమత్కరిస్తూ, "నన్ను ఇటలీ ప్రధాని మెలోనీ అనుకున్నారా?" అని అడగ్గా, "ఆ స్థాయికి ఇంకా రాలేదు" అని రాహుల్ గాంధీ బదులిచ్చారు.

## కశ్మీర్ అంశంపై నార్వే-పాక్ చర్చలు- తీవ్రంగా స్పందించిన భారత్?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**

కశ్మీర్ అంశంపై నార్వే-పాకిస్థాన్ చర్చలు జరగడంపై భారత్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఏకే)లో జరుగుతున్న అరాచకాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించాలని భారత్ పిలుపునిచ్చింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రాంతాలు భారత్‌లో అంతర్భాగమని పేర్కొంది. అవి ఎప్పటికీ దేశంతో విడదీయలేని భూభాగాలని పునరుద్ఘాటించింది. ప్రస్తుతం అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందాల్సిన విషయం ఏమిటంటే పాక్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన పీఓకేలో జరుగుతున్న అరాచకాలు, సరిహద్దు అవతల ఉగ్రవాద కార్యకలాపాల కోసం పీఓకేను వినియోగించడం గురించేనని స్పష్టం చేసింది. నార్వే, పాకిస్థాన్ మధ్య కశ్మీర్ అంశంపై చర్చలు జరగడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు స్పందించారు.

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**



భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు ది

తెలిపారు.భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.


ట్రెండింగ్, క్రైం
# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
03
జనరల్ న్యూస్ శనివారం 15 ఆగస్టు 2026

## ప్రియా హెగ్డే.. ట్రెండీ లుక్కుతో
# ఫుల్ జోష్..!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15:**

నటి ప్రియా హెగ్డే స్టైలిష్ ఇన్‌స్టా ఫోటోలతో ఎప్పుడూ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంటుంది. ట్రెండీ లుక్స్‌తో నెటిజన్ల అటెన్షన్ కొట్టేస్తూ.. తనదైన స్టైల్‌తో ఫాలోవర్లను ఫిదా చేస్తోంది ఈ బ్యూటీ. ఫోటో పడిందంటే చాలు.. లైక్స్, కామెంట్లతో ఇన్‌స్టా దద్దరిల్లాల్సిందే!

## చూసి ముర్వాలే







## నభా నటేష్.. అందంతో అదుర్స్.. యాక్టింగ్‌తో ఇరగదీస్తోంది!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15:**

కర్ణాటక కుట్టి నభా నటేష్ అందం, అభినయంతో సౌత్‌లో తనకంటూ ఓ క్రేజ్ సంపాదించుకుంది. గ్లామర్‌తో గుబులు పుట్టిస్తూనే.. యాక్టింగ్‌లోనూ అదరగొడుతూ వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. తెరపై తనదైన స్టైల్‌తో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది ఈ బ్యూటీ!



## జైలర్ 2.. ఓటీటీ డీల్ మైండ్ బ్లోయింగ్!
# రూ.160 కోట్లకు అమెజాన్ లాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15**

: సూపర్‌స్టార్ రజనీకాంత్--నెల్సన్ కాంబోలో వస్తున్న 'జైలర్ 2' పై అంచనాలు మామూలుగా లేవు. తాజాగా ఈ మూవీ ఓటీటీ హక్కులు రూ.160 కోట్లకు అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకున్నట్లు కోలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. అన్ని భాషల డిజిటల్ రైట్స్‌కు ఇంత భారీ డీల్ రావడం హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 15న థియేటర్లలోకి రానున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఏ రేంజ్ రచ్చ చేస్తుందో చూడాలి!

## తెల్లటి దుస్తుల్లో అవనీత్ కౌర్.. దివ్యమైన అందం చూస్తే
# మతిపోవాల్సిందే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15:**

తెల్లని దుస్తుల్లో అవనీత్ కౌర్ అదిరిపోయే లుక్‌లో దర్శనమిచ్చింది. తన దివ్యమైన అందంతో ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. 'అల్లాదీన్ -- నామ్ తో సునా హోగా' సీరియల్‌లో యువరాణి యాస్మిన్‌గా అలరించిన అవనీత్.. 'చంద్ర నందిని'లో చారుమతిగా కూడా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇప్పుడు ఈ అమ్మడి వైట్ డ్రెస్ లుక్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అందం, స్టైల్ రెండింటినీ కలిపి అవనీత్ ఇచ్చిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫుల్‌గా ఫిదా అవుతున్నారు!

## చీరలో ఇనయా సుల్తానా.. అందం అదుర్స్.. ఫ్యాన్స్ ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15:**

ఇనయా సుల్తానా చీరకట్టులో సింప్లీ సూపర్‌గా కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. నేచురల్ స్టైల్‌తో పాటు తనదైన బోల్డ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. చీరలో ఇనయా లుక్ చూసిన నెటిజన్లు 'వావ్.. అదిరిపోయావ్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.





## జెండా పండుగలో అన్నా కొణిదెల..
# 'భారత్ మాతా కీ జై' అంటూ జోష్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 15: ఏపీ ప్రభుత్వం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భార్య అన్నా కొణిదెల పాల్గొని సందడి చేశారు. వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందంటూ.. 'భారత్ మాతా కీ జై' అంటూ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పిక్స్ ఇప్పుడు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.

## గుడిలో ఘోరం.. బాలికతో
# అర్చకుడి అసభ్య చేష్టలు!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15**



: స్వామికి పూజలు చేయాల్సిన అర్చకుడే.. బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలు సైబరాబాద్ పరిధిలో కలకలం రేపాయి. పటాన్‌చెరు రామచంద్రాపురంలోని ఓ ఆలయంలో ఈ ఘటన వెలుగుచూసింది.ఆలయానికి బయట తాళం వేసి లోపల బాలికతో అర్చకుడు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించిన స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెప్పులు పోయినయ్..
### పోలీస్ కాదు, చాట్ జీడీపీకే కంప్లైంట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్**




ఆగస్టు 15: మరీ ఇంత టెక్నాలజీ పిచ్చా భాయ్..! మధ్యప్రదేశ్ ఉజ్జయినిలోని మహాకాళ్ ఆలయానికి వెళ్లిన గోవా యువకుడు శుభాంగ్ బోర్కర్ తన క్లాగ్స్ పోగొట్టుకున్నాడు. వందల చెప్పుల మధ్య వెతికి వెతికి బేజారై.. ఏకంగా చాట్ జీడీపీ సాయం తీసుకున్నాడు. తన చెప్పుల ఫొటోతో పాటు ఆలయం బయట చెప్పుల గుట్టల ఫొటోలు AIకి పంపించి.. 'నా చెప్పులెక్కడున్నయ్ భాయ్?' అంటూ అడిగాడు. ఫొటోలు స్కాన్ చేసిన చాట్ జీడీపీ.. ర్యాక్‌కు కుడివైపున కింద ఉన్న గుట్టలో ఉన్నాయని చెప్పింది. వెళ్లి చూస్తే.. చెప్పిన చోటే క్లాగ్స్ దొరికినయ్! దీంతో 'మేమిద్దరం మంచి టీమ్' అంటూ శుభాంగ్ చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## బాయ్‌ఫ్రెండ్ కోసం బాహాబాహీ.. 15 సెకన్లలో 14 చెంపదెబ్బలు!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:**సోషల్ మీడియాలో మరో ఫైటింగ్ వీడియో రచ్చ లేపుతోంది. ఓ అబ్బాయి విషయంలో ఇద్దరు అమ్మాయిల మధ్య తలెత్తిన గొడవ.. ఏకంగా కొట్టుకునే దాకా వెళ్లింది. పబ్లిక్ ప్లేస్‌లోనే ఒకరిపై ఒకరు వరుసగా చెంపదెబ్బలు కొట్టుకుంటూ హంగామా చేశారు. కేవలం 15 సెకన్లలో 14 సార్లు చెంపదెబ్బలు కొట్టుకోవడం వీడియోలో కనిపించడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. 'అబ్బాయిల కోసం ఇంత రచ్చ ఏందమ్మా!' అంటూ కొందరు కామెంట్లు చేస్తుండగా.. ఈ ఫైటింగ్ రీల్ ఇప్పుడు నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది.

## ఆర్టీసీ బస్సులో కల్లు సీసా..
# 'ఇక్కడే పార్టీనా అక్కా!'



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 15:మహిళలకు ఫ్రీ బస్ ఏందంటే.. ఇగ కొందరు బస్సునే అడ్డాగా మార్చుకుంటున్నారంటూ ఓ వీడియో నెట్టింట రచ్చ చేస్తోంది. నారాయణపేట బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో ఓ మహిళ ఏకంగా కల్లు సీసాతో ఎక్కి.. డ్రైవర్ సీటు పక్కనే ఇంజిన్ బానెట్‌పై కూర్చుంది. కల్లు తాగేందుకు రెడీ అవుతుండగా కండక్టర్, డ్రైవర్ అడ్డుకున్నారు. అయినా ఆమె తగ్గకుండా వాగ్వాదానికి దిగడంతో తోటి ప్రయాణికులు కూడా గట్టిగా వారించారు. దీంతో చేసేదేమీ లేక కల్లు తాగడం ఆపేసింది. ఈ తతంగాన్ని ప్రయాణికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఇప్పుడు ఫుల్ వైరల్ అవుతోంది.**

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396